Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 211 | Sanday : 27.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :211 | ఆదివారం 27 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774



Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా నియోజకవర్గాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్: 9440815774


Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 211 | Sanday : 27.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :211 | ఆదివారం 27 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4




## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా

- సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరా
- ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించా
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



## హిరాకుద్ జలాశయానికి వరదపోటు

- ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగులు
- జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు
- సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల



## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం

- 20 వాహనాలు ఢీ
- ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయాలు
- ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు
- 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

## బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం



- 5 రోజులు.. 29 కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన
- తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు
- ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా
- ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి..

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి - మిగతా3లో



## చేనేత రంగంలో తెలంగాణది ప్రత్యేక స్థానం

- చేనేత, జౌళిశాఖ పథకాల అమలుపై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష
- స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి
- డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యతతో వస్త్రాలను ఉత్పత్తి చేసేలా చర్యలు
- చేనేత రుణ మాఫీ పథకం లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసి.. ఖాతాల్లో నిధులు జమచేయాలి

## లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు

- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చింది
- పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు చేస్తున్నాయి
- ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారు
- వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుంది
- గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నాం
- మావోయిస్టులు పునరాలోచన చేయాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఇద్దరు మావోయిస్టు అగ్ర దంపతులు శనివారం సరెండర్ అయ్యారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టులు జోరిగె నాగరాజు అలియాస్ కమలేశ్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. - మిగతా3లో






## సైనికులకు న్యాయ సేవ

- 'దేశానికి రక్షణ కల్పించండి..
- మీ సమస్యలతో మేం పోరాడుతాం'
- నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్
- 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' ప్రారంభం

## కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్ హయాంలో సంక్షేమంలో స్వర్ణయుగంలా మారింది
- 73 వేల కోట్లు రైతుబంధు రూపంలో అన్నదాతలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే
- బీఆర్ఎస్ పాలనలో మోదీ సర్కార్ మనల్ని ఎంతో ఇబ్బంది పెట్టింది
- ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం
- మేడిగడ్డ బరాజ్‌పై కూడా కాంగ్రెస్ వాళ్లు కుట్రలు చేశారు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కేసీఆర్ హయాంలో సంక్షేమంలో స్వర్ణయుగంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 73 వేల కోట్లు రైతుబంధు రూపంలో అన్నదాతలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా - మిగతా3లో



## రెండురోజులు భారీ వర్షాలు

- హెచ్చరించిన వాతావరణశాఖ..!
- బంగాళాఖాతంలోని డాల్టన్‌గంజ్ (జార?ండ్)కు 80 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం
- ఉత్తర ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చిమ దిశగా కదులుతూ ఈ నెల 27 నాటికి అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశాలు
- రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు


## కార్ రిపేర్ సాధ్యమేనా?

### స్టూడెంట్స్ వింగ్ వర్సెస్ జాగృతి

- పోటాపోటీగా ఒకే రోజూ శిక్షణా తరగతులు, వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం పార్టీలో తీవ్ర గందరగోళంగా తయారైందంట
- బీఆర్ఎస్‌లో ఆధిపత్యపోరు జాగృతి వర్సెస్ బీఆర్ఎస్వీగా మారిందా అనే చర్చ స్టార్ట్ అయిందట.
- రెండు విభాగాలు వేర్వేరు అంశాలపై పోటాపోటీ శిక్షణా తరగతులకు సిద్ధమవ్వడం పార్టీ శ్రేణులను కన్ఫ్యూచన్‌లోని నెడుతోందంట

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కారు పార్టీని తిరిగి రేసులోకి తీసుకురావాల్సిన పార్టీ ముఖ్యనేతలు, అందులోనూ కల్వకుంట్ల వారసులు వ్యవహరిస్తున్న తీరు బీఆర్ఎస్ వర్గాకు అసలు మింగుడుపడటం లేదంట? తాజాగా కవిత జాగృతి వర్సెస్ పార్టీ అనుభంద సంస్థ బీఆర్ఎస్వీ. పోటాపోటీగా ఒకే రోజూ శిక్షణా తరగతులు, వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం పార్టీలో తీవ్ర గందరగోళంగా తయారైందంట. జాగృతి వర్సెస్ బీఆర్ఎస్ గా మారిన ఆధిపత్యపోరు. బీఆర్ఎస్‌లో ఆధిపత్యపోరు జాగృతి వర్సెస్ బీఆర్ఎస్వీగా మారిందా అనే చర్చ స్టార్ట్ అయిందట. రెండు విభాగాలు వేర్వేరు అంశాలపై పోటాపోటీ శిక్షణా తరగతులకు సిద్ధమవ్వడం పార్టీ శ్రేణులను కన్ఫ్యూచన్‌లోని నెడుతోందంట. . - మిగతా3లో



## శ్రీసిటీలో ఆకట్టుకున్న
# చిన్మయా విద్యార్థుల భగవద్గీత పారాయణం





**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**
శ్రీసిటీ శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం స్థానిక చిన్మయ విద్యాలయ విద్యార్థులు ఆలపించిన భగవద్గీత పారాయణ ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొని భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తయోగ విశిష్టతపై భక్తి శ్రద్దలతో పారాయణం చేశారు. చిన్మయ మిషన్ 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగమైనట్లు చిన్మయ ఉపాధ్యాయులు పి.రామచంద్రన్,వి.సంధ్యారెడ్డి పేర్కొన్నారు. శ్రీసిటీ ఆలయ ఆవరణలో పచ్చదనం నిండిన చల్లని ఆహ్లాదకర వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం తమ విద్యార్థులకు ఎంతో హాయిని, సరికొత్త అనుభూతిని ఇచ్చిందని స్కూల్ యాజమాన్యం పేర్కొంటూ, అన్ని వసతులు సమకూర్చి తమకు ఈ అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమా న్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.శ్రీవాణి నిర్వాహకులు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులతో పాటు స్వామివారి తీర్థ, అన్న ప్రసాదాలను అందచేశారు. శ్రీసిటీ ప్రతినిధులు మధు రెడ్డి, పి.బి.ఎస్. శాస్త్రి, పల్లేటి బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పేదరిక నిర్మూలన పీ ఫోర్ విధానం
## ఇదే టిడిపి లక్ష్యం.

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదరిక నిర్మూలన బిఫోర్ విధానాన్ని మండలంలో అమలు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాథ్, పలమనేరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సి రామచంద్ర నాయుడు అధికారులకు తెలియజేసినారు. వీకోట గ్రామపంచాయతీ సచివాలయం ఆవరణములో గ్రామ పంచాయతీ సర్పంచ్ పిఎన్ లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ అధికారులు సర్వే నిర్వహించి నిజమైన పేదలను గుర్తించాలని వారికి పి ఫోర్ విధానం అందే విధంగా అమలు చేయాలని ఈ నియామకంలో అధికారులు సహకరించాలని కోరినారు. ఏం రంగనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల నియామకాల్లో అనేక అవకతవకలు జరిగాయని వాటిలో కొన్ని ఉదాహరణకు అంగవైకల్యం 20 శాతం ఉండి, 80% వారి పని వారు చేసుకోగలిగిన వ్యక్తులను కూడా అంగవైకల్యులగా నిర్ధారించి ప్రజాధనాన్ని వారికి పెన్షన్ రూపంలో ఇచ్చి ప్రభుత్వ ఖజానాకి భారీగా గండి కొట్టినారని కావున అధికారులు నిక్కచ్చింగా సర్వేలు నిర్వహించి అర్హులైన వికలాంగులకే పెన్షన్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించినారు.


# సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీనే
## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై26:**
శ్రీకాళహస్తి అణగారిన వర్గాలను అక్కున చేర్చుకొని ఆదరించి, వారికి కూడు, గుడ్డ, ఉపాధిని చూపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బడుగు జీవితాలలో వెలుగులు నింపిన సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీయే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆరవ వార్డు పద్మ శాలి పేట లోని ప్రజలను కలిసి గడచిన సంవత్సర కాలంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలియపరచి స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందకుండా, వివక్షతకు గురైన వారికి అండగా నిలిచి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సియం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజలు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. నిత్యందాడులు, దౌర్జన్యాలు చేస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని కబ్జాలకునిలయంగా మార్చి వేసిన గత ఎమ్మెల్యే అరాచక పాలనకు భిన్నంగా ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ బాబు తమబాగోగులు చూసుకుంటూ జనరంజకంగా పరిపాలిస్తున్నాడు అని, సుధీర్‌రెడ్డి మరో ముప్పై సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇదే విధంగా సేవలందించాలని ప్రజలు ఆకాంక్షను వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు, వీరాస్వామి, నాగరాజమ్మ, మైనారిటీ విభాగం నాయకుడు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి. ఆర్ డిగ్రీ కళాశాలలో
# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**




పలమనేరు పట్టణంలో స్థానిక సాయి నగర్‌లోగల ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో "కార్గిల్ విజయ్ దివస్" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ మాట్లాడుతూ, కార్గిల్ యుద్ధ విశేషాలు, ప్రాముఖ్యతను, సైనికుల త్యాగాలను గురించి విద్యార్థులకు, వివరించారు. కార్గిల్ విజయంపై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు బహు మతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎన్.వి.ఆర్ రెడ్డి ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ అధ్యాపక బృందం, ఎన్.ఎస్.ఎస్ వాలంటర్లు విద్యార్థులు పాల్గొని అమరులైన సైనికులకు ఘనంగా నివాలులు అర్పించారు.



# మానవ హక్కులను ఆశ్రయించిన క్వారీ బాధితులు.

**పలమనేరు,ఢచిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**




బైరెడ్డిపల్లి మండలం తీర్థం గద్దూరు సమీపంలో అక్రమ క్వారి పనులను నిలుపుదల చేయడానికి సహకరించాలని కోరుతూ బైరెడ్డిపల్లి మండలం టి. గద్దూరు సమీప గ్రామాల రైతులు శనివారం పలమనేర్ పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, డివిజన్ కార్యదర్శి మణి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడ జరుగుతున్న అక్రమ క్వారీ గురించి, దాన్ని నివారించడానికి చేసిన విశ్వ ప్రయత్నాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డి.వి. మునిరత్నం మాట్లాడుతూ టి.గద్దూరు గ్రామం వద్ద అక్రమంగా క్వారీ పనులు నిర్వహిస్తున్న వెంకటేష్ రెడ్డి కి రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు, పొల్యూషన్, అధికారులు కుమ్మక్కై అడ్డుదారుల్లో, రైతులు అనుమతులు లేకుండా వెంకటేష్ రెడ్డికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. క్వారీ శబ్దాలకు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు, పంట పొలాలు తీవ్రంగా నష్టపోతాయనే విషయం ప్రభుత్వ అధికారులకు తెలియదా అని నిలదీశారు. ఇప్పటికే క్వారీ శబ్దాలకు చిన్న పిల్లలు గర్భవతులు వృద్ధులు, బాలింతలు అనేకమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, అనేక నివాసం ఉంటున్న ఇండ్లు పగుళ్లు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. అన్ని డిపార్ట్మెంట్ అధికారులు స్వయాన క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి ప్రజాభిప్రాయం పంచాయతీ రిజర్వేషన్, రైతులు యొక్క పంట పొలాలుకు వ్యవసాయ బోర్లకు కలిగే ఇబ్బందులు, తెలుసుకోవలసింది పోయి వెంకటేష్ రెడ్డి ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి కళ్ళు మూసుకుపోయి అన్ని సక్రంగా ఉన్నాయని రిపోర్ట్ ఇవ్వడం అధికారుల యొక్క చేతకానితనానికి నిదర్శనం అన్నారు. పంటలు, ఇండ్లుతో పాటు ప్రాణాలు పోతున్నాయని అడుక్కుంటుంటే కాపాడాల్సిన ఎస్సై బాధితులను స్టేషన్ కి రప్పించి కేసులు పెడతామని బెదిరించడం సబబు కాదన్నారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఉన్న అధికారులకు నాయకులకు రైతులు మొరపెట్టుకున్న ఇంతవరకు స్పందించకపోవడం చూస్తుంటే అవినీతి, అక్రమార్కునికి గొడుగు పట్టినట్టు ఉందనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు స్పందించి వెంకటేష్ రెడ్డికి అక్రమ క్వారీకీ ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దుచేసి ప్రజలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆ ప్రాంతంలోని రైతులతో కలిసి మానవ హక్కుల సంస్థ సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 40 మంది వరకు హాజరయ్యారు.

# గుండయ్య నీకు గుండు కొట్టడం ఖాయం

## మీ అవినీతి బాగోతం అంతా తెలుసు.. అవినీతికి ఆజ్యం పోసింది నువ్వే గుండయ్య..

# ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**
గుండయ్య అవినీతి చిట్ట విప్పిన తెలుగు తమ్ముళ్లు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అంటావు కానీ ఎస్సీలను అనగతొక్కింది. నువ్వే కదా.. ఎమ్మెల్యేను కలవాలన్న నన్ను దర్శించుకోవాలి.. అని చెప్పి వసూలుకు పాల్పడింది నువ్వే కదా..నీ పతనంఆరంభమైంది గుండయ్య తెలుగుదేశం పార్టీ నుంచి గుండయ్యను సస్పెండ్ చేయాలి,తెలుగుదేశం పార్టీ నాయకుడు జయరాజ్, టిఎన్ ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడుదశరాజు ఆరోపించారు. శనివారంఎస్ఆర్ పురం మండలం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో టిడిపి నాయకుడు జయరాజ్ మాట్లాడుతూ... గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య నిన్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కార్యదర్శిపై అవినీతి ఆరోపణలు చేయడం విషయం తెలిసిందే దీనిపై తెలుగు తమ్ముళ్లు మాటల్లో...అయ్యా గుండయ్య.. నీకు ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో, రాణి పేటలో, తిరుపతి మహానగరంలో మూడంతస్తుల భవనం ఎక్కడిది.నియోజకవర్గ వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్, సంఘమిత్ర దగ్గర డబ్బులు వసూలు చేసింది ఎవరు..? పెనుమూరు మండలంలో... అంగన్వాడి పోస్ట్‌ని అమ్ముకున్నది ఎవరు..? నియోజ కవర్గ వ్యాప్తంగా గ్రావెల్ మాఫియాను... ప్రారంభించింది ఎవరు. మీ అవినీతి బాగోతం భరించలేక ఎమ్మెల్యే థామస్ నిన్ను దూరం చేస్తే.... నేడు మా ఎమ్మె ల్యే అని అంటున్నావ్ అర్హత నీకు ఉందా.. ఎమ్మెల్యే మాట ఎత్తే అర్హత నీకు లేదు గుండయ్య అయ్యా గుండయ్య... నీ అవి నీతి బాగోతం అంతా మాకు తెలుసు... తిన్నింటి వాసాలను లెక్కించినగుండయ్యకు తెలుగుదేశం పార్టీలో కొనసాగించే అర్హత చిత్తశుద్ధి ఉంటే తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా అలాగే థామస్ చరిష్మాతో వచ్చిన శ్రీరంగరాజ పురం మండల వ్యవసాయ కమిటీ చైర్మన్‌గా మీ భార్య జయంతికి ఇచ్చిన పదవికి వెంటనే రాజీనామా చేయాలి. గుండెయ్య కు ఇక నిన్ను ఎప్పటికీ... తెలుగుదేశం పార్టీ క్షమించదు. గుండయ్య నీకు గుండు కొట్టడం ఖాయం అని గల్లా రాజ్‌కుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టీ ఎన్ఎస్ఎఫ్ మండలఅధ్యక్షుడు దశరాజు టిడిపి నాయకులు నాగరాజు, చిన్నబ్బ రాజు లోకేష్, గల్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు






## రాజనాల బండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**
సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ పై ప్రమాణాల జోరు కొనసాగింది. శని వారం రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కక్షిదారులు ఆలయానికి చేరుకున్నారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి లకు విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. పలువురు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు టీటీడీ అధికారులు స్వామి వారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.


# ది స్కూల్ లో పింక్ కలర్ డే




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**
శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ నందు శనివారం కిండర్ గార్డెన్ విద్యార్థులు చే పింక్ కలర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జనార్ధన్ రావు జె. పవార్ మాట్లాడుతూ పిల్లలు ఈ దశలోనే రంగులను భాగా గుర్తిస్తారని అన్నారు. పింక్ రంగులో వుండే పండ్లు, ఆహారం వాటి వల్ల ఎటువంటి ఉపయోగం ఉంటుందో పిల్లలకి తెలియజేయవలసిన అవసరం ఉంది అని తెలిపారు. విద్యార్థులు పింక్ రంగు దుస్తుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెసెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో
# శ్రావణ శనివార పూజలు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**



మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామి అమ్మవార్లకు అభిషేకము అలంక రణ నిర్వహించారు. శ్రావణమాసం తొలి శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి నిర్వాహకులు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## సాంప్రదాయబద్ధంగా సత్య గంగమ్మ ప్రతిష్ట



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**
మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదోనలో సత్య గంగమ్మ ప్రతిష్టను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అమ్మవారి ఉపాసకుడు హరినాథ్ ఆధ్వ ర్యంలో గ్రామ పెద్ద వేలూరు సుబ్రహ్మ ణ్యం కుటుంబ సభ్యుల మధ్య నడివీధి లో సత్య గంగమ్మను ప్రతిష్టించారు. ఉదయాన్నే ప్రతిష్టా కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి కార్యక్రమాన్ని తిలకించారు. అదేవిధంగా విశేష పూజలు నిర్వహించి అమ్మవారి పవిత్ర తీర్థప్ర సాదాలు గైకొన్నారు.

## విద్యార్థి దశ నుండే జీవన నైపుణ్యాలు పెంచుకోవాలి
### భిన్నంగా ఆలోచించి సమస్యలు పరిష్కరించుకోవాలి

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**



శ్రీకాళహస్తి ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో విద్యార్థులకు జీవన నైపుణ్యాలు లైఫ్ స్కిల్స్ కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వ హించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాట్లాడుతూ ప్రగతి సంస్థ విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కార మార్గా లపై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ లైఫ్ స్కిల్స్ నిపుణులు నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కురికాకుండా ఎలాంటి వైఫల్యాలు క్లిష్ట పరిస్థితులు ఏర్పడిన మానసిక సంఘర్షణకు లోను కాకుండా సమస్యలు ఎదుర్కొని ఆలోచనతో అధిగమించి విజయాలు సాధించాలని తమ కు ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు స్నేహితులతో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో చర్చించా లన్నారు పరీక్షల్లో మార్కులే ప్రధానం కాదని జీవితంలో అనేక వైఫల్యాలు దాటి ఎదగాలని సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వారు ఆత్మన్యూనతా భావానికి లోను కాకుండా ఆత్మ విశ్వాసంతో జీవితంలో విజయాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త చంద్రశేఖర్ కో కన్వీనర్ రామ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్ తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్ లో భాగమైన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు.

సింగపూర్ కు చేరుకున్న అనంతరం తొలి గంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్ లో భారత హై కమిషనర్ లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హొటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె. నాథన్ తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమీషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి పాల్గొనున్నారు.

పర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనలబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు లోనూ సీఎం బృందం పాల్గొనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్ ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ మ్యుమంత్రి పాల్గొంటారు.

ముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్ టెక్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు.

నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కే.షణ్ముగంతో పాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.

ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్-టు-వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం

# కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ప్రతి యూనివర్సిటీలో విద్యార్థులు పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ విద్యార్థుల పోరాట ప్రతిమను దేశం గుర్తించిందని తెలిపారు. తెలంగాణ కోసం ఎంతోమంది అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలు కదం తొక్కాయని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో మోదీ సర్కార్ మనల్ని ఎంతో ఇబ్బంది పెట్టిందని కేటీఆర్ అన్నారు. ఎవరి కోసం ఎదురుచూడకుండా అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపామని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు తిరుగులేకుండా పోయిందని చెప్పారు. అప్పుడు తెలంగాణకు కేంద్రంలోని మోదీ సర్కార్ సహకరించలేదని తెలిపారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని కేసీఆర్ ఎదురుచూడలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 12వ స్థానంలో ఉన్న తెలంగాణను వ్యవసాయంలో అగ్రగామిగా నిలబెట్టామని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. రాష్ట్రంలో జిల్లాకో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు అని కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలో హిమాలయాలంత ఎత్తుకు తెలంగాణను కేసీఆర్ తీసుకెళ్లారని పేర్కొన్నారు. నాలుగేళ్లలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు, వేల గ్రామాలకు తాగునీరు అందించామని చెప్పారు. కాళేశ్వరం నుంచి రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసేలా ఏర్పాటు చేశామని వివరించారు. చివరి ఆయకట్టు వరకు నీళ్లిచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో ఒక్కో ప్రాజెక్టు 40 ఏళ్లు కట్టారని తెలిపారు. కానీ ఈ ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్, బీజేపీలు తప్పుడు ప్రచారం చేశాయని మండిపడ్డారు. 80వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుందని.. అసెంబ్లీలో నిలదీయడం తో కాంగ్రెస్, బీజేపీ మాట మార్చాయని తెలిపారు.

## ఎవర్ని ఉరితీయాలి

మేడిగడ్డ బరాజ్‌పై కూడా కాంగ్రెస్ వాళ్లు కుట్రలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు. దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ అంటే.. దుడ్డెను కట్టేయమన్నట్లు బీజేపీ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎక్స్‌పాన్షన్ జాయింట్ల దగ్గర వెడల్పయితే కూలిందని ప్రచారం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ బరాజ్‌లోని 85 పిల్లర్లలో రెండు కొంచెం కుంగితే కూలిందని ప్రచారం చేశారని విమర్శించారు. శతాబ్దాలుగా ఎప్పుడు రానంత వరద వచ్చినా మేడిగడ్డకు ఏం కాలేదని గుర్తుచేశారు. కానీ కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని సీఎం రేవంత్ రెడ్డి రోజూ మాట్లాడతారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కట్టినోళ్లను ఉరితీయాలని అంటున్నారని మండిపడ్డారు. మీలెక్క 40 ఏళ్ల కట్టనందుకు ఉరితీయాలా అని ప్రశ్నించారు. మీలెక్క రైతులకు నీళ్లు ఇవ్వనందుకు ఉరితీయాలా అని నిలదీశారు. ఫ్లోరోసిస్ వ్యాధితో నల్గొండలో పిల్లలు పుట్టకుండా చంపేసినందుకు కాంగ్రెస్ వాళ్లను ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. దశాబ్దాలుగా ప్రాజెక్టులను పడావు పెట్టినందుకు కాంగ్రెస్ నేతల్ని ఉరితీయాలని అన్నారు.

కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. అన్నీ తెలిసే అధికారం కోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీసేస్తే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తుచేశారు. 25 లక్షల కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నమ్మబలికారని అన్నారు. చివరకు అన్ని హామీలు ఎగ్గొట్టి మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

## ఒక్కొక్కరూ ఒక్కో కేసీఆర్‌లా విజృంభించాలి.. కేటీఆర్ పిలుపు

రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కొందరి గొంతులు లేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వాళ్లను అడ్డుకోవడానికి మనకు ఉన్న అస్త్రం సోషల్ మీడియా అని తెలిపారు. ఒక్కొక్కరూ ఒక్కో కేసీఆర్‌లా విజృంభించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మీడియా పేరుతో కొన్ని స్లాటర్ హౌస్‌లు పనిచేస్తున్నాయని మండిప డ్డారు. మీ ముందున్న అన్యాయాన్ని సోషల్ మీడియాలో పెట్టాలని సూచించారు. తెలంగాణలో కాంట్రాక్టులన్నీ చంద్రబాబు కోవర్టులే చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, చంద్రబాబు, మోదీ కలిసి బీఆర్ఎస్‌పై కుట్రలు పన్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఉంటే వాళ్ల ఆటలు సాగవని కుట్రలు చేస్తున్నారని అన్నారు. గోదావరి నికర జలాల్లో తెలంగాణ వాటా 968 టీఎంసీలు రావాలని చెప్పారు. గోదావరి వరద జలాల్లో మన వాటా మనకు రావాలని అన్నారు. బనకచర్లకు వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ చేస్తున్న పోరాటం అభినందనీయమని ప్రశంసించారు. మోదీ జుట్టు తన చేతిలో ఉందని చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తాను చెప్పినట్లు ఆడతాడని చంద్రబాబు నమ్మకమని అన్నారు. ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తాయని రేవంత్ రెడ్డి చెప్పాడని కేటీఆర్ గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కాంగ్రెస్‌కు డైవర్షన్‌కు పనికొస్తుందని తెలిపారు. 20 నెలలైనా గ్యారంటీలు, హామీలపై కాంగ్రెస్ నోరెత్తడం లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీసేస్తే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేశారని తెలిపారు. 25 లక్షల కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నమ్మబలికారని అన్నారు. చివరకు అన్ని హామీలు ఎగ్గొట్టి మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఒక్కో ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేలు బాకీ ఉన్నాడని చెప్పారు. 7 లక్షల ఆడబిడ్డలకు తులం బంగారం బాకీ పడ్డారని అన్నారు. రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. అన్నీ తెలిసే అధికారం కోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు.

## మిత్తితో సహా జవాబు చెబుతాం.. పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. అసలు పోలీసులకు మెదడు ఉందా? చదువుకున్నారా? లేదా అని ప్రశ్నించారు. నల్లబాలు రీట్వీట్ చేసినందుకు 20 రోజులు జైలుకు పంపించారని చెప్పారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తు న్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్ల లో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిం దని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయం గా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రా ష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## 'కాంగ్రెస్ కులగణన బూటకం'

-మొదటిపేజీ తరువాయి

పర్యటించిన రాంచందర్‌రావు.. గతంలో ఎమ్మెల్సీగా గెలిపించిన పాలమూరు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గడం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై దృష్టి సారించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు,. రేవంత్‌రెడ్డికి ఢిల్లీ తిరగటమే సరిపోయిందంటూ ఎద్దేవా చేశారు. భవిష్యత్‌లో పాలమూరు బీజేపీకి అడ్డాగా మారబోతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంత పెద్ద నాయకుడైనా పార్టీనే సుప్రీం అని ఆయన స్పష్టం చేశారు.

## రెండురోజులు భారీ వర్షాలు..

తెలంగాణలో రాగల రెండురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలోని వాయుగుండం డాల్టన్‌గంజ్ (జార?ండ్)కు 80 కిలోమీటర్ల దూరంలో ఉందని.. ఉత్తర ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చిమ దిశగా కదులుతూ ఈ నెల 27 నాటికి అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశాలున్నాయని తెలిపింది. ఈశాన్య అరేబియా నుంచి ఉత్తర ఛత్తీస్‌గఢ్, జార?ండ్ మీదుగా పరిసర ప్రాంతాల మీదుగా వాయుగుండం కేంద్రం వరకు సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఈ క్రమంలో శనివారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాల్లపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం ఆదిలాబాద్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## చేనేత రంగంలో తెలంగాణది ప్రత్యేక స్థానం

**హైదరాబాద్:** మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశించారు. చేనేత, జౌళిశాఖ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేనేత రంగంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందన్న తుమ్మల.. రాష్ట్రానికి చెందిన వివిధ రకాల చేనేత వస్త్రాలను జాతీయ చేనేత దినోత్సవం రోజు ఏర్పాటు చేసే ప్రదర్శనలో ఆయా సంఘాల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యతతో వస్త్రాలను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత రుణ మాఫీ పథకం లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసి.. ఖాతాల్లో నిధులు జమచేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నేతన్న పొదుపు, భరోసా పథకాలను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే 'తెలంగాణ జాగృతి' ఊరుకోదు: కవిత




**కుత్బుల్లాపూర్:** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని అన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. "ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యేగానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదు" అని కవిత అన్నారు.

# కార్ రిపేర్ సాధ్యమేనా?

-మొదటిపేజీ తరువాయి

ఒకే రోజూ జాగృతి ఒకవైపు.. బీఆర్ఎస్వీ మరోవైపు కార్యక్రమాలు నిర్వహించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలో ఆధిపత్యపోరు అన్నాచెల్లెళ్ల సవాల్ అన్నట్లుగా మారిందనే చర్చ నేతల్లో నడుస్తోందట. జాగృతి సంస్థను కవిత స్థాపించగా, బీఆర్ఎస్ పార్టీకి అనుబంధ సంస్థగా బీఆర్ఎస్వీ ఉంది?పార్టీకి కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నా?ఒకే రోజు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడంతో పార్టీ కేడర్ లో మాత్రం గందరగోళానికి తెరదీసిందట. విద్యార్థి విభాగం నేతలతో కేటీఆర్ కార్యాచరణ. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, కవిత ఇద్దరు కీలకనేతలు. ఇద్దరూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారసులే? అయినప్పటికీ పార్టీ ఎమ్మెల్సీగా కవిత ఉన్నప్పటికీ సొంత జాగృతి సంస్థ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ జాగృతి ఆధ్వర్యంలోనే కార్యక్రమాలు చేపడుతూ యాక్టివ్ అవుతున్నారు. కేటీఆర్ పార్టీ బలోపేతంపై దృష్టిసారించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ విద్యార్థి విభాగం నేతలను పరిస్థితులకు అనుగుణంగా కార్యక్రమాలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న లీడర్ కార్యక్రమం. అయితే ఒకేరోజూ ఇటు జాగృతి శిక్షణ తరగతులు, అటు బీఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. వేదికలు వేర్వేరు ప్రాంతాలు అయినప్పటికీ ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు కల్వకుంట్ల వారసులు ప్రకటించారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే లీడర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత రెండు సెషన్లుగా నిర్వహించాలని నిర్ణయించారు. మరోవైపు బీఆర్ఎస్వీ సదస్సుకు హరీష్ రావు, కేటీఆర్ తో పాటు ముఖ్య నేతలు హాజరై రెండు సెషన్లలో పాల్గొని మార్గనిర్దేశం చేయనున్నారు. ఇది ఇప్పుడు గులాబీ పార్టీలోనే చర్చకు దారితీస్తుందట. యువత, విద్యార్థులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా కవిత యాక్షన్ ప్లాన్. ఎందుకు ఒకేసారి అన్నచెల్లెలు ఒకే సారిప్రోగ్రాంలను ఫిక్స్ చేశారు? అసలు కారణం ఏంటి? ఒకరు ఒక తేదీలో.. మరొకరు ఇంకో తేదీలో శిక్షణ తరగతులు నిర్వహించవచ్చుకదా? అన్న చర్చ ఇప్పుడు హాట్ హాట్‌గా మారింది. ఆ క్రమంలో అసలు పార్టీలో ఏం జరుగుతుందనేది తెలియక కేడర్ లో అయోమయం నెలకొందట. కవిత యువత, విద్యార్థులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా పక్కా ప్రణాళికలతో జాగ?తిని యాక్టివేట్ చేయాలని చూస్తున్నారు. యువత, మహిళలు, బహుజనులు రాజకీయాల్లో రావాలని ప్రతీ సందర్భంలోనూ పిలుపునిస్తున్నారు. అందులో భాగంగానే జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయశిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. తొలుత రాష్ట్రస్థాయిలో 'లీడర్' పేరుతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు.అయితే ఆ కార్యక్రమాన్ని ఆమె గత నెల 15వ తేదీన ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి జాగృతి ప్రతినిధులు రావాలని పిలుపు నిచ్చారు. ఫాంహౌస్‌కే పరిమితమవుతున్న మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్ ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు. దాంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ పార్టీని నడిపిస్తున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ముఖ్యులందరికీ కేసుల చట్రం బిగుసుకుంటుండటంతో? చిన్నబాస్‌కు పార్టీ నేతల సహకారం కూడా పూర్తి స్థాయిలో లభించడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంద. అయినా తనదైన వ్యూహాలు అమలు చేస్తున్న కేటీఆర్ బనకచర్ల అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను బీఆర్ఎస్వీకి అప్పగిస్తూ తాజా కార్యక్రమానికి రూపకల్పన చేశారు?. విద్యాసంస్థల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం. అందుకు తగ్గట్లుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యచరణ సిద్ధంచేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై జంగ్ సైరన్ మోగించేందుకే ఈ నెల 19 నుంచి విద్యాసంస్థల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 26న ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్ లో బీఆర్ఎస్వీ విభాగం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఆ ప్రోగ్రాం ఉదయం సెషన్ ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభిస్తుండగా? సాయంత్రం సెషన్ లో కేటీఆర్ పాల్గొని దిశానిర్దేశం చేయనున్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో నష్టాలు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని చూస్తున్నారు. పార్టీనే ప్రాణమంటున్న అన్నాచెల్లెలు. కల్వకుంట్ల అన్నాచెల్లెల్లు ఇద్దరూ ఎవరికి వారే పార్టీ తమకు ప్రాణం అంటూనే .. ఎవరికి వారు సొంతంగా యాక్షన్‌ప్లాన్లు ప్రకటించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26బీ**



శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేషవస్త్రంతో సత్కరించి వేద పండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు.

## స్వచ్ఛ కుప్పం లక్ష్యంగా ఐటిసితో ఒప్పందం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**

స్వచ్ఛ కుప్పమే లక్ష్యంగా ఐటిసి వారితో ఒప్పందంకుదుర్చుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం కుప్పంమున్సిపల్ కార్యాలయంలో జరిగిన, ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఐటిసి తరఫున ఏజిఎస్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఒప్పందంలో భాగంగా ఏజీఎస్ సంస్థ వారు కుప్పం మున్సిపల్ పరిధి లోని 25 వార్డులలో తడి పొడి చెత్తలను వేరుచేసి రోజువారి ఉత్పత్తి జరిగే చెత్త నిర్వహణ కు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పిస్తారని తెలిపారు. వ్యర్థాలనువిభజన చేసేలా ప్రజలనుప్రోత్సహించి ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తారని వివరించారు. ఏ జి ఎస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు లక్ష్యం రీసైక్లింగ్ చేయడం, హెూమ్ కంపోస్ట్ చేయడంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఆంజనేయులు నాయక్, ఏజిఎస్ రీజనల్ కోఆర్డినేటర్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**

కుప్పం మున్సిపాలిటీలో 15వార్డులో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమా లను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందు తున్న తీరుపై ఆరాతీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికితీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనిహామీ ఇచ్చాను. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, క్లస్టర్ ఇంచార్జ కన్నన్, యూనిట్ ఇన్చార్జ్ అప్పు,కో క్లస్టర్ తిరుమగల్, టిఎన్ ఎస్ ఎఫ్ మునియప్ప మైనార్టీ నాయకులు అన్సర్ భాష, మాగి, మునియప్ప, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.



## కుప్పంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 26:**

కుప్పం మున్సిపాలిటీ కొత్తపేటలో కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముఖేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్. వి.సి. వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని. ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని , పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు 22 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తూరాన్ని పనులు చురుకుగా జరుగుతున్నాయని రాబోయే కొన్ని రోజులలో స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని. ప్రతి ఒక్కరూ ఆ స్టేడియంలో నిత్యం క్రీడలాడుతూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందడానికి ప్రయత్నించాలని, కోరారు. ఈ యొక్క టోర్నమెంట్ను నిర్వహిస్తున్న కొత్తపేట ఇంచార్జ్ అప్పుకి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కొత్తపేట ఎప్పుడు తెలుగుదేశ పార్టీకి కంచి కోటాని ఇక్కడ ఉండే ప్రజలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో కొత్తపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి గోపీనాథ్, కుప్పం నియోజక వర్గ విస్తీర్ణ విభాగ కమిటీ సభ్యులు మంజునాథ్, కొత్తపేట ఇంచార్జ్ అప్పుముకేశ్, నాయకులు రాహుల్ కుమార్, మహేంద్ర, హరినాథ్ గౌడ్, కృష్ణన్, నరసింహులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవ్ సూర్యవంశీ మిస్సయ్యాడు!

## సౌతాఫ్రికా స్టార్ ప్రపంచ రికార్డు



సౌతాఫ్రికా యువ క్రికెటర్ జోరిచ్ వాన్ షాల్విక్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. యూత్ వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. జింబాబ్వే అండర్-19 జట్టుతో మ్యాచ్ సందర్భంగా జోరిచ్ ఈ ఘనత సాధించాడు.

**విధ్వంసకర ఇన్నింగ్స్**

మూడు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఆడేందుకు సౌతాఫ్రికా అండర్-19 జట్టు జింబాబ్వే పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో మొదటి వన్డేలో జోరిచ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బౌండరీలు, సిక్సర్ల వర్షం కురిపిస్తూ టీ20 మాదిరి విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. కేవలం 153 బంతుల్లోనే 215 పరుగులు సాధించాడు జోరిచ్. అతడి ఇన్నింగ్స్‌లో ఏకంగా 19 ఫోర్లతో పాటు 6 సిక్సర్లు ఉన్నాయి. జోరిచ్ వీరోచిత ఇన్నింగ్స్ కారణంగా సౌతాఫ్రికా 385 పరుగుల మేర భారీ స్కోరు సాధించింది. అయితే, లక్ష్య ఛేదనలో జింబాబ్వే 107 పరుగులకే ఆలౌట్ అయింది. సౌతాఫ్రికా బౌలర్ల ధాటికి జింబాబ్వే బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలగా.. 278 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది.

**యూత్ వన్డేల్లో తొలి ద్విశతకం**

ఈ మ్యాచ్ సందర్భంగా యూత్ వన్డేల్లో తొలి ద్విశతకం బాదిన క్రికెటర్‌గా జోరిచ్ రికార్డు సాధించాడు. గతంలోనూ అతడు 200 పరుగుల మార్కుకు దగ్గరగా వచ్చి మిస్సయ్యాడు. బంగ్లాదేశ్ అండర్-19 జట్టుతో జరిగిన యూత్ వన్డేలో జోరిచ్ 156 బంతుల్లో 164 పరుగులు సాధించాడు. నాటి మ్యాచ్‌లో బంగ్లా విధించిన లక్ష్యాన్ని సౌతాఫ్రికా 44.4 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టపోయి ఛేదించింది. అలా ఆరోజు బంగ్లాపై విజయంలో కీలక పాత్ర పోషించిన జోరిచ్ వాన్ షాల్విక్.. తాజాగా జింబాబ్వేతో రికార్డు డబుల్ శతకంతో మెరిశాడు.

**వైభవ్ సూర్యవంశీ మిస్సయ్యాడు**

ఇదిలా ఉంటే.. భారత్ అండర్-19 జట్టు ఇటీవల ఇంగ్లండ్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నాలుగో యూత్ వన్డేలో చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ కేవలం 52 బంతుల్లోనే శతకం సాధించి.. ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. మొత్తంగా 78 బంతుల్లో 143 పరుగులు సాధించాడు. 13 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో ఈ మేర భారీ శతకం నమోదు చేశాడు. అయితే, దీనిని డబుల్ సెంచరీగా మలచలేకపోయాడు. అలా వైభవ్ మిస్సయిన ప్రపంచ రికార్డును జోరిచ్ తాజాగా తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా భారత్ తరఫున యూత్ వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా అంబటి రాయుడు కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో 2002 నాటి మ్యాచ్‌లో రాయుడు 177 పరుగులు సాధించాడు. అతడి తర్వాతి స్థానాల్లో రాజ్ అంగద్ బవా (2022లో ఉగాండాపై 162), మయాంక్ అగర్వాల్ (160), శుబ్‌మన్ గిల్ (160), వైభవ్ సూర్యవంశీ (143) ఉన్నారు.

## తొలి ఓవర్లో రెండు వికెట్లు..

## కష్టాల్లో టీమిండియా!.. గంభీర్‌పై ఫ్యాన్స్ ఫైర్



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టులో.. రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియాకు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో పాటు వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ కూడా డకౌట్ అయ్యాడు. ఇంగ్లండ్ బౌలింగ్ అటాక్ మొదలుపెట్టిన పేసర్ క్రిస్ వోక్స్ అద్భుతమైన డెలివరీలతో వీరిద్దరిని పెవిలియన్‌కు పంపాడు. తొలి ఓవర్లో నాలుగో బంతికి వోక్స్ సంధించిన బంతిని జైసూ షాట్ ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. బ్యాట్ ఎడ్జ్‌ను తాకిన బంతి గాల్లోకి లేవగా.. ఫస్ట్ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న జో రూట్ చేతుల్లోకి వెళ్లింది. అయితే, క్యాచ్ పట్టడంలో తడబడిన రూట్.. ఎట్టకేలకు బంతిని జాగ్రత్తగా ఒడిసిపట్టాడు. దీంతో.. నాలుగు బంతులు ఎదుర్కొన్న జైస్వాల్... పరుగుల ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. ఇక జైసూ స్థానంలో వచ్చిన సాయి సుదర్శన్‌ను మరుసటి బంతికే వోక్స్ పెవిలియన్‌కు పంపాడు. వోక్స్ వేసిన బంతిని వదిలేయాలని సాయి భావించగా.. బాల్ అతడు ఊహించిన దానికంటే కాస్త ఎక్కువగానే జంప్ అయింది. ఈ క్రమంలో బ్యాట్ బాటమ్ ఎడ్జ్‌ను తాకిన బంతి.. సెకండ్ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న హ్యారీ బ్రూక్ చేతుల్లో పడింది. దీంతో భారత్ తొలి ఓవర్లోనే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఇక అంతకముందు 669 పరుగులకు ఆలౌట్ అయిన ఇంగ్లండ్.. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో తొలి ఓవర్ ముగిసేసరికి 311 పరుగుల ఆధిక్యంలో కొనసాగడంతో పాటు.. రెండు వికెట్లు తీసి సత్తా చాటింది. వరుస బంతుల్లో వికెట్లు తీసిన వోక్స్... కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకునే ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. దీంతో అతడు హ్యాట్రిక్ మిస్సవగా.. టీమిండియా ఊపిరి పీల్చుకుంది. ఈ క్రమంలో రెండో ఓవర్లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ సింగిల్, గిల్‌తో కలిసి సింగిల్ తీయడంతో ఎట్టకేలకు భారత్ పరుగుల ఖాతా తెరిచింది.

## మాజీ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు, చిత్తూర్ ఎక్స్ ప్రెస్,జూలై 26:**

అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శనివారం ఆయన స్వగృహంలో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడదని మిథున్ రెడ్డి కడిగిన ముత్యముల వస్తారని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కలికిరి వైఎస్ ఆర్సిపి మండల అధ్యక్షులు రమేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌కు ఘన సన్మానం

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 26:**



అన్నమయ్యజిల్లా పీలేరు నియోజక వర్గం వాల్మీకిపురం మండలం సింగిల్ విండో చైర్మన్‌గా కృష్ణారెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా చైర్మన్‌ను రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి రాంప్రసాద్ రెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143